telugubooks

# కనువిప్పు

ఒకసారి అడవిలో ఎలుగు బంటు దొరికిన చెట్టు కాయలని తిని చెట్ట కింద విశ్రాంతిగా కూర్చుంది. అప్పుడు దాని ఎదురుగా కొన్ని పావురాలు , కొంగలు, పాల పిట్టలు అందంగా ఎగిరి వెళ్ళాయి బారులు బారులుగా. "ఎంత అందంగా ఉన్నాయి సుమా!" అనుకుంది ఎలుగు బంటి - ఆ తరువాత తెల్లని చర్మంతో, మిల మిలా మెరిసే కళ్ళతో కుందేళ్ళు, అందంగా చక్కగా గెంతే లేళ్ళు కనిపించాయి --- " ఆహా ---- ఎంత అందమైనవీ జంతువులు!" అనుకుంది.

చక్కని పూలచెట్లనీ, పళ్ళ చెట్లనీ చూసింది --- ఇవన్నీ ఇంత అందంగా ఉంటే నేనెందుకు ఇంత నల్లగా, బొచ్చుతో అసహ్యంగా రోతగా పుట్టాను? దేవుడు దుర్మార్గుడు. అందుకే నన్నిలా పుట్టించాడు అనుకుంది.

కొంతసేపటికి దాహం వేసి ఒడ్డున నిలుచుంది. నీళ్ళు తాగబోయి బాధ పడింది. "ఛీ ఏం దేవుడు, నా వొంటి మీద అసహ్యంగా నల్లగా ఇంత నల్లని జుట్టూ చి-ఛీ- జుట్టు లేకుండా ఏనుగు లాగా ఉంచరాదు



నన్ను దేవుడు? కుందేలులా తెల్లగా ఉంచితే ఏం పోయింది? కనీసం సింహానికి ఉన్నట్లుగా ఒక్క తల మీదే జుట్టు ఉంచవచ్చు గదా, జింకలా మచ్చలుంచ వచ్చు గదా. దేవుడికి బుద్ధిలేదు. నా ఒక్క దానికి అన్యాయం చేసి ఇంత అసహ్యమైన చర్మం, జుట్టు ఇచ్చాడు" అనుకుంది. బాధతో, కోపంతో నీళ్ళు తాగలేదు. ఆకలేస్తే ఆహారం వెదకలేదు. అలాగే ఆలోచిస్తూ దేవుడిని తిడుతూ కూర్చుంది.

ఇంతలో ఎండా కాలం ముగిసి వర్షాకాలం, ఆ తరువాత చలికాలం భయంకరంగా వచ్చి పడింది. హోరున మంచు, జివ్వుమనే చలి, పక్షులు వెచ్చని గూళ్ళలో నిలిచి పోయాయి. జంతు సంచారం చాలా మటుకు ఆగి పోయింది. ఆ అడవిలో భయంకర చలి గాలికి జంతువులు తల్లడిల్లి పోయాయి. వాటికి ఆహారం దొరకలేదు. అవి తిరగలేక పోయాయి.

కాని ఒక్క ఎలుగు బంటి మాత్రం చలిని లెక్క చేయలేదు. కారణం దాని చర్మం మీది బొచ్చు వలన చలితగలలేదు. హాయిగా తిరిగి ఆహారం సంపాయించుకొంది.

మంచుకి జడిసిన ఒక కుందేలు ఎలుగు బంటితో అంది. "నువ్వే నయం అంత బొచ్చు ఉండబట్టి తిరగ గలుగుతున్నావు. భగవంతుడె ంత సౌకర్యం ఇచ్చాడు నీకు" అంది.

అంతే! ఎలుగుబంటుకి కనువిప్పు కలిగింది. దేవుడి దయ ఏమిటో ఎలుగుబంటుకి ఆ రోజే సరిగ్గా అర్థమైంది. అప్పటి నుంచి అది దైవ దూషణమాని చక్కగా బతికింది.

***

Stories for kids- Hudnreds of telugu books.. Just a click away- www.telugubooks.tk
Listen telugu audio books online.
Free telugu books. Telugu Pdf books online…